# స్వార్థానికి పొద్దు

'ఓ పారమ్మా... ఒసే గుంటా నెగే, తొలికోడి కూసి ఏ జామయింది, నెగు బేగి, ఏటలా మునగదీసుకు తొంగుటావు మల్లా... లెగు బేగి' సింహాద్రి ముసుగులోంచి కేకపెట్టాడు. పార్వతి 'వూ...వూ'.. అంటూ మూలిగింది దుప్పటిలోంచి.

''నీ అమ్మకడుపుడకా, రేతిరి ఏడు గంటల పొద్దు తొంగున్నావు ఇంకా నిద్దరేటి, తెల్లారిపోతున్నది నెగు బేగి... బేగినేచి పెసరపప్పు పచ్చి, యిడ్డెన్న వాయట్టి అల్లంపచ్చడి సెయ్యి యియాళ... లే బేగి'' కసిరాడు సింహాద్రి మళ్ళీ.

''ఏ జిమ్మడ గుంటపచ్చినదాన్ని కాసేపు తొంగోనీయవు. సిన్నగుంట లేవాలంటే ఏడుస్తాందిరో జా... సీకట్నే ఎవర్నీ తొంగోనీయవు. ఏరవగోలా నీవు'' సింహాద్రి పెళ్లాం దుప



టిలోంచి తలెత్తి ఆవులిస్తూ కసిరింది.

"నీవు నోరుమూయే నంజా, నీ కూతురు తొంగుంటే నీ యమ్మ ఎవత్తొచ్చి సేస్తుంది పని. నీవు ఊరు బలాదూర్ తిరగపోతే ఇంట్లో కూసుని ఒట్టేల్ పని సూడు" దుప్పటి లాగేసి లేచి కూర్చుని పెళ్ళాన్ని తిట్టడం ప్రారంభించాడు సింహాద్రి.

"నీ ఒట్టేల్‌ని నమ్ముకుంటే తాగే ఈ గంజినీళ్ళుకూడా దొరకవు మాకు, తెల్లారి నెగుస్తూనే మాయదారి సంత కొంపలో" సీతమ్మ విసుక్కుని కొంగు దులుపుకుని లేచి పడుకున్న గోనె పట్టా మడతపెట్టి ఆవులిస్తూ తడిక తోసుకుని బయటికి వెళ్లింది. తల్లి, తండ్రి తిట్టుకోవడం విని పార్వతి నిద్దర బద్ధకం వదిలింది. లేచి గుడిసెముందుకు వెళ్ళి గోలెంలో చెంబుతో ముంచింది. చల్లనీరు తగలగానే వెయ్యి జివ్వున లాగింది. అలాగే చెంబుడు నీళ్లతో నోరు, మొహం కడుక్కుని తడిచేత్తో జుట్టు పైకి లాక్కుని ముడివేసుకుంది. పరికిణీ పైకి దోపుకుని తండ్రి రాత్రి నానబెట్టిన పెసరపప్పు శుభ్రంగా కడిగి రోటిముందు కూర్చుంది రుబ్బడానికి పదిహేనేళ్ల పార్వతి.

ఏడాదిక్రితం వరకు సింహాద్రి రిక్షాలాగేవాడు. రిక్షా అద్దెపోను రోజుకి పది రూపాయలకంటే వచ్చేదికాదు. ఇంట్లో పెళ్లానికి ఐదురూపాయలిచ్చి మిగిలింది బీడీ, తాగుడు, సినిమాలకు ఖర్చుపెట్టేసేవాడు. సీతమ్మ నాలుగిళ్లల్లో పని చేసి ఓ నూరు రూపాయలు తెచ్చేది. పార్వతి రెండిళ్లల్లో పనిచేసి యాభై తెచ్చేది. పార్వతి తర్వాత పిల్ల అనసూయ ఇంట్లోకుండా మండా కడిగి గంజి వార్చేది తల్లి వచ్చేటప్పటికి. సీతమ్మ ఇంటికొచ్చి ఇంత కూరో, పులుసో వండేది. ఈ అమ్మని, ఆ అమ్మని అడిగి ఇంత పచ్చడి తెచ్చేది. అందరికంటే ఆఖరివాడు లోకేశు ఆరేళ్లవాడు స్కూలుకెళ్ళి చదువుకుంటాడు. కొడుకు తమలా కాకుండా నాలుగక్షరం ముక్కలు చదువుకుని ఆఫీసులో ఉద్యోగం చెయ్యాలని సీతమ్మ కోరిక తను, ఆడపిల్లలు రెక్కలు ముక్కలు చేసుకున్నా ఇల్లు గడవడం కష్టంగా ఉంది. తాగుపోతు మొగుడు డబ్బిచ్చినరోజు ఇస్తాడు లేనిరోజు లేదు. తన రెక్కల కష్టంమీద ముగ్గురు పిల్లలతో సంసారం లాక్కొచ్చేది సీతమ్మ. ఉన్నట్లుండి సింహాద్రి "నేనీ ఎదవ రిచ్చా తొక్కనింక. ఒటేలు ఎడతాను హాయిగా, ఇంటికాడ కూక్కుని ఇరవై ముప్ఫయి సంపాదించుకోవచ్చు. పేగులు తెగిపోయేట్టు రోజంతా తొక్కినా పది రూపాయలు మిగలడంలేదు. ఆ ఎంకటావు సూడు సక్కా యిడ్డెన్లు, మినపట్టు అమ్మి రోజుకి పాతిక సంపాదిస్తున్నాడు. నేనూ ఒట్టేలెడతాను" అంటూ మొదలెట్టాడు.

"సాలు సంబరం, ఒటేలంటే మాటలేటి, నీలాంటివోల్లు ఒటేలెడితే మనవే ఆ యిడ్డెన్లు తిని బతకాల..." సీతమ్మ విరాగ్గా అంది.

"నీవు నోరు ముయ్యే శకునపచ్చి. సుభం పలకమంటే నీలాంటి ముండే" తిట్లు లంకించుకున్నాడు.

"సేతిలో పది రూపాయల్లేవు... ఒటేలెడతాడట ఒటేలు, కొంపలో రెండు గిన్నెలన్నా లేవు.కూకోడానికి రెండు బెంచీలన్నా కొనాలా" వెక్కిరింతగా అంది.

"నాకాపాటి తెల్దనుకున్నావేటి, ఆ బందోబస్తంతా సేసినా అప్పుడే. రిచ్చాయిచ్చేసి సావుకారును మూడొందలు అప్పడిగినా... నెలకింత బాకీ సెల్లగొడతా వడ్డీ ఏసుకో అని సెప్పొచ్చా... సావుకారు రేపు డబ్బిస్తాడు" గర్వంగా అన్నాడు సింహాద్రి.

"వడ్డీకి డబ్బప్పుతెచ్చి ఒటేలెట్టడం, ఆ వడ్డీ సెల్లగట్టనేకపోతే... ఏటో నీ తంగరాపు పనులు. తిని కూకుని కొంపమీదికి ఏదో తెస్తావు"

"నీవు వల్లకుండే నంజా, నా పాట్లు నేపడతా, ఓ పారమ్మా. ఈ ఫస్టుకాడనిండి నీవు పనికెల్లమాక, నాకు సేయి సాయం కావాల ఒటేల్లో... ఈ రెండు రోజులెల్లి అందరికీ సెప్పి వచ్చేయి. ఈలోగా నేను గిన్నె బొన్నె కొనుక్కొస్తా, పస్టుకాడనిండి ఒటేలు అరంభిద్దాం."

"ఏటేటి పారమ్మ పనికెల్లకపోతే ఏభై రూపాయలు ఏడనించి వస్తాయి. నీవు నీ కూతురు ఒటేల్లో కూకుంటే నే రెక్కలు ముక్కలు సేసుకుని మీ కందరికి కూడెట్టాలా... ఇదిగో నీవేటి సేసుకుంటావో సేసుకో పారమ్మ మాత్రం పని ఒగ్గదు ఈ ఫస్టుకాడనించి ఇంకో అమ్మ సేయమంటే పంపుతానని చెప్పివచ్చా" సీతమ్మ ఖచ్చితంగా అంది.

"దొంగ నంజా... పారమ్మ నా కూతురు. నీ ఇష్టం ఏమిటి, నాను సెపుతాను నా కూతురు సేస్తది. మధ్య నీవు మాటన్నవంటే మక్కెలు యిరగదంతాను. ఏ పని సేద్దావన్నా నీ ఎదవ గోల తగలెయ్యా... నోరుమూసుకుని నీ పని నీవు సేసుకో నా యిసయం లోకి వచ్చావంటే కొప్పుమ్ముకుని బయటికి గెంటేస్తాను నంజా". సింహాద్రి పెళ్లాన్ని బండబూతులు తిట్టాడు. సీతమ్మ సణుక్కుంటూ కూర్చుంది. తండ్రి ఒటేలు పెడతాడంటే పార్వతికి ముందు సంబరం అన్పించింది. చక్కా పనికెళ్లక్కరలేకుండా ఇంట్లో కూచుని హోటలుకొచ్చిన వాళ్లకి టిఫినులందించవచ్చు. ఇడ్లీ, అట్లు, పుణుకులు అవీ చక్కా తినచ్చు అనుకుంటూ సంబరపడింది. తండ్రి మానేయమనగానే ఫస్టునించి పని మానేసింది.

సింహాద్రి షావుకారునించి మూడొందలు అప్పు తెచ్చాడు. అల్యూమినియం ఇడ్లీ పాత్ర, నాలుగైదు గిన్నెలున్న మూకుడి గరిటలు, మూతలు, చవకరకం గాజుగ్లాసులు పది. టిఫిను పళ్లాలు పది కొన్నాడు. ఇంటి ముందు వేయడానికి చవకరకం బెంచీలు రెండు కొన్నాడు. పప్పులు, బియ్యం, నూనె, టీపొడి. పంచదార సరంజామా అంతా కొన్నాడు. ఇంటి ముందు గడ్డి గాదం అంతా చెక్కేసి రెండు గడక్రలు పాతి, రెండు మేదర చాపలు వేశాడు. ఉన్న బెంచీలు రెండూ ఇటోటి, అటోటి వేశాడు. మట్టి తవ్వి తెచ్చి అట్లకి, యిడ్డెన్లకి ఓ పొయ్యి. టీ కాయడానికి ఓ పొయ్యి వేశాడు. ఏర్పాట్లన్నీ చేసి మామిడాకులు కట్టి బ్రాహ్మడిని పిలిచి పూజ జేపించి హోటలు ప్రారంభోత్సవం చేశాడు. షావుకారు నించి తెచ్చిన మూడొందలు చాలక తమ వాడలో అప్పులిచ్చే వరాలమ్మ దగ్గర ఓ నూరు తెచ్చాడు. జరుగుతున్న తతంగం అంతా సంబరంగా చూస్తూ పిల్లలు పనుల్లో తండ్రికి సాయం చేశారు. సీతమ్మకిదంతా ఇష్టంలేకపోయినా మొగుడు, పిల్లల సంతోషం చూసి పోనీ ఏదో అడిబుద్ధి కుగిరి ఇందులోనన్నా నాలుగు రాళ్లు మిగిలితే అదే చాలు అనుకుంది.

పార్వతి మొదట్లో చాలా ఉత్సాహంగా తండ్రి చెప్పినదంతా చకచకలాడుతూ చేసేసే

డి. కామేశ్వరి

ది. లేస్తూనే ఏ పెసరపప్పో రుబ్బేసి, పచ్చడి చేసి, యిడ్డెన్లు నాలుగైదువాయిలు ఉడికించేసే ది. పెసరపప్పు రుబ్బి ఉల్లిపాయలు తరిగి కొన్ని పుణుకులు వేసేది. కొన్ని పెసరట్లు వేసేది. ఓ లీటరు పాలు తీసుకొని దాన్లో ఇంకో రెండు లీటర్లు నీళ్లు కలిపి పొయ్యిమీద మరిగించి దాన్లో టీ గుండ, పంచదార వేసి వచ్చినవాళ్లకి వడగట్టి యిచ్చేది. ఆ వాడంతా పనిపాట, కూలీ నాలికి పోయేవాళ్ళు, రిక్షాలు తొక్కేవాళ్ళు, తెల్లారి లేచిం దగ్గరనుంచి అందరూ పనుల్లోకి పోయేవ రకు సింహాద్రి హోటలుకి గిరాకి ఎక్కువగా ఉండేది. రెండిడ్డన్లు తిని, టీ తాగి పోయేవాళ్ళు పెసరట్టు అల్లం పచ్చడితో లాగించేవాళ్ళు, టీ లో పుణుకులు నంజుకుంటూ తినేవాళ్లు... ఇలా ఉదయంపూట ఓ గంట సింహాద్రి, పార్వ తి, అనసూయ ముగ్గురు చేయాల్సి వచ్చినా తొడతొక్కిడి అయ్యేది. పార్వతి అట్లు పోయ డం, యిడ్డెన్ల వాయ దించడం, అనసూయ ప్లేటులు, గ్లాసులు కడగడం, సింహాద్రి టీ కలిపి ఇచ్చి డబ్బులు వసూలు చేసేవాడు. ఏడు ఏడున్నరకి జనం పల్చబడి కాస్త ఊపిరి తిరిగేది అందరికీ. మిగిలిన వడలు, ఇడ్డెన్లు, పుణుకులు అన్నీ మూతపెట్టేవాడు సింహాద్రి. రిక్షావాళ్ళు మధ్యాహ్నం వచ్చి కొందరు తింటారు. స్కూ లుకెళ్ళిన పిల్లలు నాలుగ్గంటలకొచ్చి తింటా రు. అప్పటికి సరుకంతా చెల్లిపోయేది. ఓ వారం తిరిగాక డబ్బు లెక్క చూసుకుంటే అప్పు చెల్ల గొట్టాల్సింది, తెచ్చిన సరుకుల డబ్బు పోగా రోజుకి పది పదిహేను మధ్య మిగిలినట్లు లెక్క తేలింది. ''నే సెప్పలే...రిచ్చా తొక్కి పాణాలు పోయేవి. ఇంటికాడ కూకుని అంతకంటే ఎక్కువ తెస్తున్నా'' అన్నాడు గర్వంగా సింహాద్రి.

''ఆ అవును నీ కేటి సెపుతావు... పప్పులు రుబ్బిరుబ్బి ఆ గుంటదాని సేతులడిపోతున్నా యి. బెంచిమీద కూకుని నీ వేటి కట్టపడ్తున్నా వు'' సీతమ్మ రెట్టించింది.


''అంట్లు తోమినపుడు సెయ్యి నెప్పెనెగనే దుకానీ పప్పు రుబ్బితే వొచ్చిందా, నీది ఎదవ గుణం, నే సుకపడితే సూసి ఓర్వలేవు'' ఈస డించాడు సింహాద్రి.

ఓ నెల రోజులు మొదట్లో పార్వతికి హోట లంటే సరదాగానేవుంది. తండ్రి మిగిలిన యి డ్డెన్లు, పుణుకులు పిల్లలకిచ్చి టీ యిచ్చేవాడు... ఓ నెల గడిచి ఆ కొత్త సంబరం కాంగానే పార్వతికి రోజంతా చాకిరీ చేస్తున్నట్లే విసుగు, నీరసం వచ్చాశాయి. పనిలోకి వెడితే పది గంట లకంతా ఇంటికొచ్చేది. మళ్ళీ మధ్యాహ్నం వర కు యిరుగు పొరుగు పిల్లలతో ఆటలు కబుర్లకి అయ్యేది. జట్లు కట్టుకొని సరదాగా పనికిపోయి వచ్చేవారు. ఇప్పుడసలు రోజంతా తీరికేలేదు. కాస్త చేయి వీలయినా తండ్రి హోటలుముందు కూర్చోబెట్టి సరుకులు కొనడానికో, కర్రలు తెస్తాననో ఏదో చెప్పిపోయేవాడు. సాయంత్రం అంతా జీవాలుపడిపోయేట్ట ఇడ్లీకి, దోసెలకి పప్పు రుబ్బడం, తెల్లారి లేచిందగ్గరనించి అట్లు పోస్తూ, పచ్చడిచేస్తూ, యిడ్డెన్లు పెడుతూ పొ య్యిముందు కూర్చోడం, ఆ గిన్నెలు కడు క్కోడం, మళ్లీ సాయంత్రం పప్పు రుబ్బడం పార్వతికి క్షణం విశ్రాంతి లేకుండా పోయేసరికి పార్వతికి చిరాకుపుట్టింది. ఆట పాట అన్నదే మర్చిపోయినట్లయింది. హోటలు బేరం కాస్త లాభసాటిగా కనిపించేసరికి సింహాద్రి ఆశ పెరి గింది. పార్వతి కాస్త మధ్యాహ్నం ఖాళీగా వుంటే 'మద్దానాల ఏం పనుండదు గదా పారమ్మా, మైదాపిండి తెస్తా 'నిమ్మలు' సేయే కరకరలాడి బాగుంటే కొంటారు' అన్నాడు. మరి రెండురోజులు పోయాక బఠాణీలు నానెట్టా కాసింత మసాల రుబ్బి 'బోలె' సేయి, ఉల్లిపా యలు సన్నకల్లా తరిగి పైనవెయ్యి...' ఇదిగో ఈ నాలుగు వంకాయలు సన్నకల్లా తరిగి బజ్జీవెయ్యి మధ్యాహ్నం వడ 'చా'తో తింటారు అంటూ మధ్యాహ్నంపూట దొరికే ఆ కాస్త విశ్రాంతి కూడా లేకుండా ఈపని ఆపని పురమాయించే వాడు. 'చా... ఎనకటి మాదిరి పనికిపోతేనే బాగుంటుంది– ఈ ఒటేలంటూ అయ్య నా పాణాలు తీస్తున్నాడు అనుకొని విసుక్కుంది. రో జంతా పొయ్యి ముందు కూర్చుంటే ఆ యిడ్డె న్లు, దోసెలు తినాలంటేనే వికారం అన్పించే ది.

''ఏటయ్యా... నేనింక పబ్బురుబ్బలేను.. ముందు ఇడ్లీలన్నావు, పెసరట్టన్నావు, యిప్పు డు ఈయన్నీ ఆరంభించావు. రుబ్బనేక నా సేతులడిపోతున్నాయి, నే పనికిపోతా యింక నాకీ ఓటేలు పని వద్దు'' అంటూ మొండికే సింది నెలపోయాక. "ఏటే పని సేయకపోతే డబ్బులేడనించి వస్తాయి గుంటనంజా... నాల్గు డబ్బులు మిగిల్చి నీ పెళ్ళి సేయాలని నేసూస్తం టే మీ అమ్మ వత్తాసేంటి నీకు'' అని కసిరాడు.

''అ... మాలావు డబ్బులు మూటగడ్తు న్నావులే. అందరూ బకాయిలెట్టి తినిపోతుం టారు. నాను సినిమా కెడతానన్నా పోనీవు. గాజులు ఏయించుకుంటానంటే రెండు రూ పాయలన్నా యిచ్చావా, సక్కా నే పని చేసుకుం టే నాకు ఏభై రూపాయలొచ్చేవి, పదుంచుకు ని నలభై అమ్మకిచ్చేదాన్ని. ఓ సినిమా లేదు, ఆటపాట ఏటి లేదు, రోజంతా యీపని నాకొ ద్దుబాబూ, యీ ఫస్టు కాడనించి పనికి బోతా నేను'' తెగేసి అంది పార్వతి. సింహాద్రికి తిక్క రేగింది– ''ఏటే నంజా గోరోజనం పెరిగిందా, దొంగనాయాలా గుమ్మం వదిలావంటే మ క్కెలిరగదంతాను... పనికెల్లావంటే యిం ట్లోంచి గెంటేస్తాను'' అంటూ జుత్తుపట్టుకు ని వంచి రెండు గుద్దులు గుద్దాడు కూతుర్ని– ధూం ధాం అని పెళ్ళాన్ని, కూతుర్ని బండ బూతులు తిట్టి ఎగురుకుంటూ వెళ్ళాడు సిం హాద్రి. పార్వతి దిగాలుపడి కూర్చుంది.

''ఈడి జిమ్మడ, ఈడి ఆశకు అంతునేదే టి, ఒటేలెట్టి మేడలు కట్టేద్దారి అనుకుంటు న్నాడేమో. దండిగా సామాన్లుకొని అన్ని ఆ ఎంకటావుగాడితో పోటీకనిపోయి సవగ్గా అ



మ్మేస్తున్నాడు. ఆడు యిడ్లీ ముఫై పైసలంటే యిడు పావలకిస్తున్నాడు. అన్నీ సవగ్గా పోతున్నాయి. నీ రెక్కలు ముక్కలు సేసుకున్న నెలకి పాతిక రూపాయలు మిగలవు... నాల్గు డబ్బులెక్కువ వస్తే మరింత తాగుతున్నాడు ముదనష్టపోడు. మనకేటి యిస్తన్నడు, నీవు తెచ్చే ఆ ఏభై రూపాయలు కూడా పోనాయి''— సీతమ్మ మొగుడ్ని తిట్టడం మొదలుపెట్టింది.

''అమ్మా, నే మళ్లీ పనికి పోతానే.. అయ్యకి నీవు సెప్పు... ఈ ఒటేలు పని వద్దే.. కవలిస్తే యింకో రెండిళ్లలోసేస్తాను..'' పార్వతి దీనంగా అంది.

'నాను సెపితే మీ అయ్య యినుకుంటాడా...అ తాగుబోతునంజ కొడుక్కు అసలు సెప్పింది బుర్రకెక్కద్దా.'

'అమ్మా, నేను నీళ్లకెళ్లే పైపుకాడ మేడ యింటావిడ కొత్తగా వచ్చారంట. ఏభై రూపాయలిస్తాను పనిసేస్తావా అని అడిగింది. ఒక్క యింట్లో సేస్తే ఏభై రూపాయలు వస్తాయే... అయ్యకిసెప్పవే పనికి బోతానని.. అయ్య సినిమా కన్న ఒగ్గడంలేదు.. ఈ పని నే సేయనే.'

'ఏటి ఏభై యిత్తానందా..' ఆశగా అంది సీతమ్మ...'నే సెపితే యినుకోడమ్మా అయ్య— ఆడి తిక్క తిన్నగా వుండగా నీవే సెప్పే పారమ్మా' అంది సీతమ్మ.

ఆ ఏభై రూపాయలాశ పార్వతిని వదల్లేదు. తండ్రిని అడిగితే మరోసారి బూతులు తిట్టాడు— ఆఖరికి తండ్రికి తెలియకుండా ఏదో టైములో ఆ యింటి పనికెళ్లి ఏభై రూపాయలు సంపాదించాలని నిర్ణయించుకుంది పార్వతి. ఉదయం పూట పని రద్దీ అవగానే బిందె, కుండ పట్టుకుని 'నీళ్లట్టకొస్తా అయ్యా' అంటూ చక చక వెళ్లి ఆయింట్లో పని చేసేది. మధ్యాహ్నం పూట తండ్రి నిద్దరపోయినపుడు ఓ గంట వీలుచూసుకుని పనికెళ్లి వచ్చేది. ఆ డబ్బులు తండ్రికి తెలియకుండా దాచుకుని గాజులు, రిబ్బన్లు, తలపిన్నులు, జాకట్లు కొనుక్కొనేది. ఆ అమ్మగారింట్లో పనిచేయడం మొదలుపెట్టాక పార్వతికి చాకిరితోపాటు తిట్లు పెరిగాయి. ఆ యిచ్చే ఏభై రూపాయల ఆశతో అన్నీ భరించేది పార్వతి.

''నా ప్రాణం తీస్తున్నావే పార్వతి, ఎన్నిసార్లు చెప్పినా యింతాలశ్యంగా వస్తే ఎలా చస్తానే.. స్కూలుకెళ్ళే పిల్లలకి వంటెప్పుడు చేస్తాను. ఒక్కోగిన్నె నేకడుక్కునే మాటయితే ఇంక నీ వెందుకు నాకు. ఇదిగో నీకిదే ఆఖరిసారి చెప్పడం, ఏడుగంటలకైనా వీలుచూసుకు రాకపోతే నీ పని నావక్కరలేదు'' గంయ్‌మంది కమల— అమ్మగారి కేకలు అలవాటే నన్నట్టు తనని కాదన్నట్టు అంటిగిన్నెలు కొళాయిముందు పడేసుకుని, బార్చి చీపురు పట్టుకుని వీధి గుమ్మం కడగడానికి బయలుదేరింది పార్వతి.

'పొద్దుట ఎనిమిది గంటలకి వీధి గుమ్మం కడగడం, రామ రామ మీ పనివాళ్లతో ప్రాణాలు పోతున్నాయి. ఏం అన్నా వాగివాగి వూరుకుంటుందని జవాబు చెప్పవు' ఏదో టైములో వచ్చి కాస్త చేసిపో అని మొదట బతిమిలాడిన అమ్మగారు మూడు నెలలు గడిచిందగ్గరనించి కాస్త ఆలస్యం అయేసరికి రోజూ తిట్టడమే... పార్వతి యిటు ఈ అమ్మగారికీ, అటు తండ్రికి మధ్య ఏం చెప్పలేక నలిగిపోతోంది.

'ఏటి జవాబు సెప్పమంటారు.. మా అయ్య ఓటేలు పని అయితేగాని వగ్గదు, నేనేటి చేస్తాను. మీకుకట్టం అయితే వేరే మనిసిని సూసుకోండి' ఆరోజు వళ్లుమండి తెగేసి చెప్పేసింది. పార్వతికి తెలుసు ఆ అమ్మగారికింకో మనిషి దొరకదని, వాళ్లయింటి దగ్గరే గుడిసె వుంది ఏ వేళప్పుడు పిల్చినా పలుకుతుందని అమ్మగారు వదలదని తెలుసు.


'అవునే, ఏదో దగ్గరున్నావని పిలిస్తే నీకు నీలుగుడెక్కువయింది. అడిగినప్పుడల్లా పచ్చ



డిచ్చి, చీరలిచ్చి, జాకెట్లిచ్చి నీవెన్ని గంటలకొచ్చినా వూరుకుంటూంటే నీకు ఎక్కువయ్యింది. పోనీ మానేయి మనిషి లేకపోతే వచ్చిపోతామా, మీతో యీబాధలు పడేకంటే చేసుకోడమే నయం' రుసరుసలాడుతూ ఆవిడ లోపలికెళ్లింది. నాల్గురోజులకోసారి యీభాగోతం అంతా పార్వతికి అలవాటే అయినా రోజూ ఆవిడతో యిన్ని మాటలనిపించుకోవాలంటే పార్వతికి ఏడుపు వస్తుంది. తనేం యింట్లో వూరికే కూచుందా, అటు తండ్రి ఒక్క నిమిషం వదలడు.. యిహ అమ్మగారు... ఛీ.. ఎదవ జన్మ.. సుకం లేదు ప్రాణానికి.. అనుకుంటూ అంట్లుతోముతూ కళ్లు తుడుచుకుంది.

'ఏటే పార్వతీ ఏటయింది, అమ్మగోరి తిట్లు రోజూ నీకలవాటే గందే, ఏడుపెందుకే' రాఘవులు కొళాయి దగ్గిర కొచ్చి పలకరించాడు.

పార్వతి చప్పున కన్నీళ్లు తుడిచేసుకుని లేదు లేదు ఏటిలేదు అంది నవ్వుతూ. రాఘవులు ఆ యింట్లో నౌకరు. పార్వతి కళ్లకి రాఘవులు హీరోలా కనిపిస్తాడు. పక్కా ఆఫీసరు నాగుంటాడు, ఫూను వుద్యోగంట, ఆరొందలొస్తదట జీతం, ఎంత అదృష్టం అనుకుంది మొదట్లో చూసి. రాఘవులుకి పెళ్లి కాలేదు. చీకు చింత లేదు. ఆ వచ్చే జీతంతో చక్కగా టెర్లిన్ బట్టలు వేసుకుని, చేతికి వాచి పెట్టుకుని, సైకిలెక్కి పనికొచ్చే రాఘవులు పార్వతికి నిజంగా హీరోలాగే కన్పించేవాడు. హాల్లో కుర్చీలు తుడవడం, బజారుకెళ్లి కూరలు గట్రా పట్టాడం, పిల్లల్ని స్కూలికి దింపడం, అయ్యగారి కారు తుడవడం యింతే పని. మిగతా టైమంతా పుస్తకాలో, పేపరో చదువుతూ కూర్చునే రాఘవులు అదృష్టాన్ని వింతగా చూసేది మొదట్లో... అప్పుడప్పుడే మొగ్గవిడిచి పువ్వులా వికసిస్తున్న పార్వతి రాఘవులి దృష్టి దాటిపోలేదు. చామనచాయ అయినా వయసు తెచ్చిన నిగారింపుతో, పెద్ద కళ్లతో కళకళలాడే పార్వతిని పలకరిస్తూ మాటలు కలిపే వాడు పార్వతి పనిచేసుకుంటుంటే... వాడి ఆఫీసు ఎట్లు వాడు చూసిన సినిమా కథలు అన్నీ చెప్తుంటే ఆసక్తిగా వినేది. వాడు అన్న ప్రతిమాటకీ నవ్వేది. యిష్టం ఏర్పడ్డాక పార్వతిని లొంగదీసాడు రాఘవులు. ఆ యింట్లో పని చేయడం, రాఘవులుతో పరిచయం పార్వతికి ఓ సుఖం. ఎందుకో మామూలుగా తన యింట్లో పనిచేస్తున్నట్లు చెప్పినా, అమ్మగారికి ష్ట యిలు బయట వాకిలి అన్నీ సహిస్తూ చేసింది రాఘవులికోసం ఆ యింట్లో పని చేస్తోంది, రాఘవులుతో గడిపే ఆ కొద్దిసమ



### గోలాయణం

"ఇదిగో రామయ్యా! నీ కుక్కని అదుపులో పెట్టుకో! మా ఆవిడ పాట పాడడం మొదలు పెట్టగానే నీ కుక్క మొరుగుతోంది రోజూ!"

"ముందు మీ ఆవిడేగా మొదలుపెడుతోంది"

ఆర్.మురళి,
హిందూపురం

యం వదులుకోలేక

"ఏటే అట్టా సూస్తుండావు... బేగికాని అమ్మ తిడ్తుంది గిన్నెలు కావాలని.. హెచ్చరించాడు రాఘవులు. పార్వతి తలవంచుకుని గిన్నెలు తోమడం మొదలుపెట్టింది. ఏటోనే నిన్ను సూసినపుడల్లా నా కనిపిస్తాది.. సినిమా స్టారులా వుంటావు నీకే గతి ఏటని పార్వతీ, సాయిత్రిని చూశావా సినిమాలో— నీకూ ఆమెకీ ఎంత పోలికో తెలుసా, యిట్లాగే పెద్దకళ్లతో, సిన్నిముక్కుతో ఎంచక్కా వుండేదో... నీ మొకంలో ఆ అమ్మ పోలికలే అన్నీ. నాసామిరంగా సినిమా స్టారు కావాల్సిందే' పొగిడాడు. పార్వతి సిగ్గులమొగ్గ అయింది— ఉబ్బితబ్బిబ్బు అయింది. పోమోస్ నానేటి సాయిత్రేటి.. అంట్లుతో ముకుని ఏడుస్తున్నాను గతిలేక... అంది.

'సూస్తుండవే.. నీకేటి అందంగున్నవు.. హోరన్నా డబ్బులిచ్చి మరీ ఎగరేసుకుపోయి పెళ్లాడుతారు...' యింకాస్త పొగిడాడు... పార్వతి ఏదో అనబోయేటంతలో 'ఏమిటే ఆ బాతాఖానీ గిన్నెలిస్తావా లేదా' ఒక్క కేక పెట్టింది కమల.

'నీ కేటే అందంగుంటావు... ఓరన్నా డబ్బులిచ్చి ఎగరేసుకుపోతరు.. 'పార్వతి చెవులో ఆ మాటలే మోగుతున్నాయి. యింటికెళ్లి గూట్లో అద్దంలో మొహం చూసుకుంది. అంతే 'పారమ్మకేటి, లచ్చిందేవిలా మొహం కలకలలాడుతుంది.' అనే వారు యిరుగు పొరుగు. నిజంగా తనందంగా వుంటుందా! సినిమా స్టారులా వుంటావన్నాడు రాఘవులు. రాఘవులు అన్నాడంటే నిజమేగాబోలు! రాఘవులే ఎగరేసుకుపోతాడేమో... రాఘవుల్ని చేసుకుంటే, అబ్బ... ఎంచక్కా ఆడితో సినిమాలు, షికార్లు... సెంట్లు, గాజులు అన్నీ కొని పెడతాడు ఆరొందలు జీతం ఆడికి, ఆడు పెళ్లాడితే యింకేందట.. అయ్యకాడ నౌకిరి తప్పితే చాలు.. పార్వతికీ మధ్య నిద్ర కరవయింది రాఘవుల్ని చూశాక...

మరో మూడు నెలల తరువాత... ఒకరోజు సీతమ్మ ఎవరో చచ్చినట్లు శోకాలు పెడుతూ వచ్చింది అమ్మగారింటికి. 'ఏమయిందే.. ఏమయింది ఎందుకలా ఏడుస్తున్నావు.. పార్వతికేమయిందే.. నిన్న యివాళ రాలేదు పనికి' ఆరాటంగా అడిగింది కమల.

'యింకేడ పార్వతమ్మ.. అదంత దగాచేసి పోతుందనుకోలేదు.. ఆ మాయదారి రాఘవులు యింత పని చేస్తాడనుకోలేదమ్మా' గుండెలు బాదుకుంది. కమల సంగతి అర్థంకాక తెల్లపోయింది. తరువాత ఏడుస్తూ సీతమ్మ చెప్పినది వింటే నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు కమలకి.

"రాఘవులు మీ కులంవాడేగా... యిద్దరూ పెళ్లి చేసుకొన్నారుగాని లేచిపోలేదుగా, సంతోషించక ఏడుపెందుకే... చక్కగా అన్నవరం వెళ్లి పెళ్లి చేసుకువచ్చిన వాళ్లని దీవించక తిడ్తావెందుకు. నీకు దమ్మిడి ఖర్చు లేకుండా చక్కటి మొగుడ్ని తెచ్చుకుంది. భలేదానివే ఏదో శోకాలు పెడ్తుంటే యింకాఏం జరిగిందోననుకున్నాను' కమల నవ్వింది. ఆమెకి ఒకందుకు సంతోషంగా వుంది మనసులో. రాఘవుల్ని పార్వతిని యింట్లో సెపరేట్ క్వార్టరులో పెట్టుకుంటే యింట్లో యింక పనికిబ్బంది వుండదు అనుకుంది.

"మీకు తెలదమ్మా మా బాధ. అనసూయ సేతికందొస్తే దీని మనువు సేద్దాం అనుకున్నాం... అదింకా సిన్నగుంట... యిది దాని దారి అది సూసుకుంది. యిప్పుడెలా తల్లీ"

"ఏమిటి సీతమ్మా.. ఆడపిల్ల యింట్లో వుంటే గుండెలమీద కుంపటన్నట్లుంది దాని పెళ్లి అది చేసుకుని మీ బరువు దించిందని సంతోషించాలిగాని ఏడుపేమిటి"

"అమ్మగోరూ ఆడపిల్ల మా గుండెలమీద కుంపటి గాదమ్మా... ఆడపిల్ల సేతికందొచ్చిన ఆడపిల్ల ఎల్లిపోతే, మా కుంపటే ఎలగదమ్మా, మీ పెద్దింటోరిలా కాదు అమ్మా... ఎన్ని సేతులుంటే అంత మంచిది మాకు. కనీసం అనసూయ అందొచ్చేవరకన్నా ఆగింది కాదు. లళ్ళయ్య ఓటేలు మూతబడ్తందని ఒకటే ఏడుస్తున్నాడు.. నెల తిరిగే సరికి ఏబై తెచ్చేది... యిప్పుడేం చేసో కూతురా..' సీతమ్మ గుండెలు బాదుకుంటూ ఏడుస్తూ వెళ్లింది.

కమల తెల్లబోయి చూస్తూ నిలబడింది.●